క్లుప్తంగా

సీఎంను కలసిన చక్రవర్తిరెడ్డి



సీఎంను కలసిన ఎస్‌డీహెచ్‌ఆర్ విద్యా సంస్థల చైర్మన్ డీవీఎస్ చక్రవర్తి రెడ్డి

తిరుపతి సిటీ: మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా జిల్లాకు విచ్చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని స్థానిక ఎస్‌డీహెచ్ ఆర్ విద్యా సంస్థల చైర్మన్ డీవీఎస్ చక్రవర్తిరెడ్డి గురువారం శ్రీకాళహస్తిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించారు.

ఘనంగా సాహితీ సదస్సు



సాహితీ సదస్సులో మాట్లాడుతున్న స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్

తిరుపతి కల్చరల్: శ్రీతాళ్లపాక అన్నమాచార్యుల 521వ వర్ధంతి సందర్భంగా అన్నమాచార్య కళా మందిరంలో శుక్రవారం సాహితీ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ భగవంతుని తత్వాన్ని తెలుసుకునేందుకు శరణాగతి తప్ప మరో మార్గం లేదని భక్తులకు అన్నమయ్య తెలియజేశారని స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ ఉద్ఘాటించారు. అన్నమయ్య-యోగ సంకీర్తనలు అనే అంశంపై ఆయన ఉపన్యసించారు. నరసాపురానికి చెందిన ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ రామారావు అన్నమయ్య-భావుకత అనే అంశంపై ప్రసంగించారు. తిరుపతికి చెందిన తెలుగు అధ్యాపకుడు శ్రీరాములు వాగ్గేయకారులు-అన్నమయ్య ప్రత్యేకత అనే అంశంపై ఉపన్యసించారు. అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ, పుర ప్రజలు పాల్గొన్నారు.

న్యాయమూర్తి ఔదార్యం



కోర్టు ఎదురుగా ఏర్పాటు చేసిన అరుగులు, పరదా

తిరుపతి లీగల్: తిరుపతి కోర్టు ఆవరణలోని కొన్ని కోర్టు భవనాలు వద్ద కక్షిదారులు, న్యాయవాదులకు సరైన మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. దీనిని స్థానిక నాలుగో అదనపు జూనియర్ సివిల్ జడ్జి గ్రంధి శ్రీనివాస్ గుర్తించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. స్థానిక నాలుగో అదనపు జూనియర్ జడ్జి కోర్టు వద్ద కూర్చోవడానికి అరుగులను ఏర్పాటు చేశారు. వేసవి కాలంలో ఎండ తీవ్రతను తట్టుకోవడానికి కోర్టు భవనం వద్ద పరదాలను ఏర్పాటు చేశారు. నాలుగో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సూరింటెండెంట్ సుబ్బారెడ్డి, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది సహాయ సహకారాలతో న్యాయమూర్తి ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిసింది. దీనిపై న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆకట్టుకున్న ఉగాది కవి సమ్మేళనం



ప్రతిభ చూపిన విద్యార్థులకు జ్ఞాపిక, సర్టిఫికెట్లను అందజేస్తున్న అతిథులు

తిరుపతి సిటీ: ఎస్వీయూ తెలుగు విభాగం, ఈతరం కవితా వేదిక సంయుక్తంగా వర్సిటీలోని జీఎస్ రెడ్డి సెమినార్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన క్రోధి నామ సంవత్సర ఉగాది కవి సమ్మేళనం ఆకట్టుకుంది. తెలుగు విభాగాధిపతి ప్రొఫెసర్ ఈశ్వరమ్మ మాట్లాడుతూ భాషా సాహిత్యాలను ప్రచారం చేయడానికి వర్క్‌షాపులు, కవి సమ్మేళనాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు. సలహాదారు పేట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ తెలుగు విభాగంలో చదువుకున్న విద్యార్థులు కవులుగా మంచి గుర్తింపు పొందుతున్నారని కొనియాడారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లను అతిథులు అందజేశారు. ఎస్వీడీ చంద్రశేఖర్, తోట వెంకటేశ్వర్లు, ఆచార్య మేడిపల్లి రవికుమార్, డాక్టర్ బ్రహ్మానందరెడ్డి, బిర్రు అశోక్, దామోదర్‌నాయుడు పాల్గొన్నారు.

ఎస్వీబీసీ కార్యక్రమాలపై భక్తుల ప్రశంసలు



డయల్ యువర్ ఈవోలో మాట్లాడుతున్న ఈవో ధర్మారెడ్డి

తిరుమల: నాదనీరాజనం వేదికపై టీటీడీ చేపట్టిన సుందరకాండ, అయోధ్యకాండ, భగవద్గీత, గరుడ పురాణం పారాయణం తదితర ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలను ప్రసారం చేస్తున్న శ్రీవేంకటేశ్వర భక్తి చానల్‌పై దేశవ్యాప్తంగా ఉన్న భక్తులు ప్రశంసల వర్షం కురిపించారు. తిరుపతి టీటీడీ పరిపాలన భవనంలోని మీటింగ్ హాల్‌లో శుక్రవారం జరిగిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు ఈవో సమాధానాలు ఇచ్చారు.

- **విశాఖపట్నంకు చెందిన అన్నపూర్ణ** మాట్లాడుతూ టీటీడీ భక్తులకు అందిస్తున్న వసతి, దర్శనం, అన్నప్రసాదాలు తదితర సౌకర్యాలు చాలా బాగున్నాయన్నారు. అందుకు ఈవో సమాధానం ఇస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఇటువంటి ప్రశంసలు మాకు, మా ఉద్యోగులందరికీ స్ఫూర్తిని కలిగిస్తాయని, మరింత ఉత్సాహంతో భక్తులకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. అనేక దశాబ్దాలుగా చైర్మన్లు,ఈవోలు, జేఈవోలు, అధికారులు, ఉద్యోగులు యాత్రికులకు మెరుగైన సేవలందించడానికి చాలా కృషి చేశారన్నారు.
- **హైదరాబాద్‌కు చెందిన పవన్‌కుమార్** మాట్లాడుతూ తిరుమల నుండి తిరుపతికి వెళ్లే చివరి బస్సు సర్వీసును మరో గంటపాటు పొడిగించాలని కోరారు. ఆలస్యం కారణంగా చాలా మంది యాత్రికులు తిరుమలలోనే ఉంటున్నారన్నారు. దీనిపై ఈవో మాట్లాడుతూ తిరుమల ఘాట్ రోడ్లు రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోకి వస్తాయన్నారు. కావున అటవీ నిబంధనల ప్రకారం అర్ధరాత్రి 12 గంటల నుండి తెల్లవారుజామున 3 గంటల వరకు ఆంక్షలు పాటించాలని, ఆ సమయంలో అనేక వన్యప్రాణులు దారులు దాటుతాయని చెప్పారు. అయితే రద్దీ ఎక్కువగా ఉండే సమయంలో, ప్రత్యేక రోజులలో తిరుమలలో భక్తుల రద్దీని నివారించేందుకు 24 గంటలూ డౌన్‌ఘాట్ రోడ్డును తెరిచి ఉంచుతామని తెలిపారు.
- **జగిత్యాలకు చెందిన రమేష్, తిరుపతికి చెందిన శ్రీకిరణ్ కుమార్** మాట్లాడుతూ ఆఫ్ లైన్ లక్కీ డిప్ మెసేజ్‌లు రావడం లేదు, మెసేజ్‌లు వచ్చేలా చర్యలు తీసుకోడి అని కోరారు. అందుకు ఈవో సమాదానం ఇస్తూ ఆఫ్‌లైన్ లక్కీ డిప్ యాప్ సరిగ్గా పనిచేస్తోందని, అయితే మొబైల్ సిగ్నల్స్ సరిగా లేకపోవడం వల్ల కొంతమంది భక్తులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ సమస్యను నివారించేందుకు సిగ్నల్ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు అన్ని మొబైల్ కంపెనీలతో ఇటీవల సమీక్షా సమావేశం నిర్వహించినట్లు చెప్పారు.
- **హైదరాబాద్‌కు చెందిన దినేష్** మాట్లాడుతూ వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్‌మెంట్లలో కోవిడ్‌కు ముందు ఉన్నట్లు అన్నప్రసాదం, తాగునీరు పంపిణీని పునఃప్రారంభించాలని కోరారు. దీనిపై ఈవో మాట్లాడుతూ కోవిడ్ తర్వాత టీటీడీ అన్నిసేవలను తిరిగి ప్రారంభించిందన్నారు. దాతల సహకారంతో తిరుమలలో 120 ఆర్‌ఓ ప్లాంట్‌లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని చోట్ల భక్తులకు తాగునీటి సౌకర్యం అద్భుతంగా ఉందన్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్‌మెంట్లలో అన్నప్రసాదం, తాగునీరందిస్తున్నట్లు చెప్పారు.
- **గుజరాత్ రాష్ట్రానికి చెందిన వెంకటేష్** మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలో 120 ఏళ్ల పురాతన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం ఉందని, దానిని పునరుద్ధరించడానికి ఈవో సలహా కోరారు. అందుకు ఈవో సమాధానం ఇస్తూ సాధారణంగా భక్తుల కోరిక మేరకు నూతన ఆలయాలు నిర్మించాలన్నా, పురాతన ఆలయాలు పునరుద్ధరించాలన్నా టీటీడీ అధికారుల బృందం ఆలయాన్ని సందర్శించి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామన్నారు. అనంతరమే శ్రీవాణి నిధులతో ఆలయాన్ని పునర్నిస్తామన్నారు.
- **మంచిర్యాలకు చెందిన శ్రీకాంత్** మాట్లడుతూ గతంలో తన విజ్ఞప్తికి స్పందించి గత ఏడాది డిసెంబరు నెలలో టీటీడీ అధికారుల బృందం శ్రీవారి ఆలయ నిర్మాణానికి తమ ప్రాంతాన్ని సందర్శించిందన్నారు. అయితే ఇప్పటి వరకు తనకు ఆలయ నిర్మాణ పురోగతిపై ఎలాంటి సమాచారం అందలేదన్నారు. అందుకు ఈవో స్పందిస్తూ శ్రీవాణి ట్రస్టు ద్వారా గత మూడేళ్లలో 3600 ఆలయాలు నిర్మించామని, అందులో 1700 ఆలయాలు పూర్తయ్యాయని, మరికొన్ని వివిధ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. టీటీడీకి ప్రతిరోజూ ఆలయాల నిర్మాణాలకు సంబంధించి వేలాది అభ్యర్థనలు వస్తున్నాయని, వాటిని పరిశీలించి నిర్మాణ ప్రక్రియ చేపడుతామన్నారు. ఈ క్రమంలో కొంత సమయం పడుతుందన్నారు. త్వరలో తమ అధికారులు ఆలయపురోగతిపై సమాచారమందిస్తారన్నారు.
- **హైదరాబాద్‌కు చెందిన నాగరాజు** మాట్లాడుతూ శ్రీవారి దర్శనం త్వరగా పూర్తవుతోందని, కానీ లడ్డూ ప్రసాదం కాంప్లెక్స్‌లో షిఫ్టుల మార్పు కారణంగా లడ్డూల జారీలో చాలా ఆలస్యమవుతున్నదని, త్వరగా ఇచ్చేలా చర్యలు తీసుకోవలసిందిగా కోరారు. దీనిపై ఈవో మాట్లాడుతూ ప్రస్తుతం 60 కౌంటర్లు పనిచేస్తున్నాయని, వేసవి సెలవుల్లో అదనంగా మరో 15 కౌంటర్లు ఏర్పాటు చేసి, లడ్డూ కాంప్లెక్స్‌లోని క్యూ లైన్లలో భక్తులు వేచి ఉండే సమస్య లేకుండా పరిష్కరిస్తామన్నారు.
- **తిరుపతికి చెందిన వేంకటేశ్వర్లు** మాట్లాడుతూ టీటీడీ సామాన్య భక్తుల కోసం దర్శన, వసతి విధానాలలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చినందుకు ఈవో, ఇతర అధికారుల బృందానికి అభినందనలు తెలిపారు. ఆఫ్ లైన్ లక్కీ డిప్ ద్వారా వీఐపీ బ్రేక్ దర్శనాన్ని కూడా ప్రవేశపెట్టాలని కోరారు. అందుకు ఈవో స్పందిస్తూ 'వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. తిరుపతిలో ఎస్ఎస్‌డీ (ఉచిత దర్శనం) టోకెన్లను 30 వేలకు పెంచాం. వేసవి సెలవుల్లో సాధారణ భక్తులకు ఎక్కువ సమయం కేటాయించడమే మా ప్రాధాన్యం' అని తెలిపారు. ఆఫ్‌లైన్ లక్కీ డిప్ ద్వారా వీఐపీ బ్రేక్ దర్శనాన్ని ప్రవేశ పెట్టే సూచనపై సాధ్యాసాధ్యాలను అధికారులతో చర్చిస్తామన్నారు. మరికొందరు భక్తులు శ్రీవారి సేవ, దాతలు, దివ్యాంగులు, వయోవృద్ధులు, సంవత్సరంలోపు చిన్న పిల్లల తల్లిదండ్రులకు వసతి, దర్శనాలు, కాషన్ డిపాజిట్ రీఫండ్ తదితర అంశాలకు సంబంధించి సూచనలు కూడా అందించారు.

సాంఘిక స్ఫూర్తి ప్రదాత జగ్జీవన్ రామ్



జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, సర్పంచ్ దామినేటి కేశవులు

తిరుపతి రూరల్: స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన దార్శనికుడు బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు శుక్రవారం చంద్రగిరి నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తుడా చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పాల్గొన్నారు. తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీలో స్టాఫ్ క్వార్టర్స్ వద్ద బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి మోహిత్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. జోహార్ బాబూ జగ్జీవన్ రామ్ అంటూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. సామాజిక న్యాయ పోరాట యోధుడుగా, నిజమైన ప్రజాస్వామ్యవాదిగా రాణించారన్నారు. విద్యార్థి ఉద్యమకారుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా తన ప్రజా జీవితాన్ని ప్రారంభించి అతి పిన్న వయసులో శాసన సభ్యుడిగా ప్రజా ఆశీస్సులు పొందారని, ప్రజా సేవకు సంకల్పించారని తెలియజేశారు. స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారని, గాంధీజీ స్ఫూర్తితో శాసనోల్లంఘన ఉద్యమం, సత్యాగ్రహంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. నిస్వార్థంగా ప్రజలకు చేసిన సేవలను, త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడుదల మాధవరెడ్డి, పేరూరు సర్పంచ్ దామినేటి కేశవులు, డివిజన్ అధ్యక్షుడు చెంచు మోహన్ యాదవ్, పలువురు వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు.


డిప్యుటేషన్ రద్దుతో సరిపెట్టేశారు



జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుతో రుయా అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ఉమామహేశ్వరరావు (ఫైల్)

తిరుపతి తుడా: ఎన్నికల కోడ్ అమల్లో వున్నా ఆ నిబంధనలను లెక్కచేయకుండా రాజకీయాలకు తెరలేపిన రుయా ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ టి.ఉమామహేశ్వరరావుపై నామమాత్రపు చర్యలతో సరిపెట్టేశారు. కేవలం ఆయన డిప్యుటేషన్ రద్దు చేస్తూ మదర్ ప్లేస్ కడప జనరల్ ఆసుపత్రికి పంపించేలా డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) శుక్రవారం ఉత్తర్వులు జారీ చేయడం సర్వత్రా చర్చనీయాంశమైంది. రుయాలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్‌గా పనిచేస్తున్న ఉమామహేశ్వరరావు మార్చి 20వ తేదీ సాయంత్రం సింధూరి పార్క్ హోటల్‌లో జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును కలిసి మద్దతు ప్రకటించారు. ఆసుపత్రుల్లోని ఉద్యోగుల నుంచి మద్దతు కూడగడుతానని ఆయనకు హామీ ఇచ్చినట్టు తెలిసింది. ఇక్కడి ఉన్నతాధికారుల సిఫారసుతో డీఎంఈ నామమాత్రపు చర్యలు తీసుకున్నట్టు రుయా వర్గాలు వాపోతున్నాయి. దీనిపై ఉమామహేశ్వరరావును అధికారులు వివరణ కోరారు. తాను గతంలో ఎప్పుడో ఆరణి శ్రీనివాసులును కలిశానని, ఆ ఫొటో పాత రోజులవని బుకాయిస్తూ ఉన్నతాధికారులకు ఆయన తప్పుడు నివేదిక ఇచ్చారు. ఆయనపై కఠిన చర్యలు తీసుకోకపోతే అన్ని ఆధారాలతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసేందుకు ఆసుపత్రి వర్గాలు సిద్ధంగా ఉన్నాయి.

పెద్ద శేషునిపై శ్రీకోదండరాముని వైభవం



పెద్దశేష వాహనంపై ఊరేగుతున్న శ్రీసీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజైన శుక్రవారం రాత్రి పెద్దశేష వాహనంపై శ్రీసీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి అధిరోహించి ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కనువిందు చేశారు. గజరాజులు ముందు కదులుతుండగా, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా సాగింది. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు పలికి స్వామివారిని దర్శించుకున్నారు. తిరుమల పెద్ద జీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, డెప్యూటీ ఈవోలు గోవిందరాజన్, నాగరత్న, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు చలపతి, సురేష్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



స్వామివారి వాహనసేవ ముందు కళాకారుల ప్రదర్శన

అంతర్జాతీయ దళారి భానుప్రకాష్‌రెడ్డి



మాట్లాడుతున్న వాసుయాదవ్ తదితరులు

తిరుపతి కల్చరల్: కమీషన్లే జీవితంగా బతికే అంతర్జాతీయ దళారి బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి అని వైఎస్ఆర్ సీపీ నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ వాసు యాదవ్, వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం నేత పసుపులేటి సురేష్, వైఎస్ఆర్ సేవాదళ్ నేత అరుణ్ యాదవ్ రెండు రోజుల క్రితం భానుప్రకాష్‌రెడ్డి చేసిన విమర్శలను ఎండగడుతూ మండిపడ్డారు. గతంలో టీటీడీ బోర్డు సభ్యుడుగా ఏనాడూ స్థానికులకు లేఖలు ఇచ్చి దర్శనం కల్పించిన దాఖలాలు లేవన్నారు. తన బోర్డు సభ్యుడి పదవీకాలాన్ని పూర్తిగా తమిళనాడు, కర్ణాటక, ఉత్తరాదివారికి సిఫారసు లేఖలు అమ్ముకుని కమీషన్లు దోచుకున్న చరిత్ర ఆయనదేనన్నారు. టీటీడీలో టెండర్లు ఆన్‌లైన్ అన్న కనీస పరిజ్ఞానం లేక కుండా టెండర్లలో కమీషన్లు దోచుకున్నారని విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. టీటీడీలో తన లేఖలను తిరస్కరించే వారిపై పనిగట్టుకొని విమర్శలు చేయడం భానుప్రకాష్‌రెడ్డికి నిత్యకృత్యంగా మారిందని విమర్శించారు. కమీషన్ల కక్కుర్తి కోసం పని గట్టుకుని చేసే విమర్శలను మానుకోవాలని హితవు పలికారు. లేకుంటే గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ సీపీ నేతలు అనిల్‌రెడ్డి, సతీష్, కిరణ్ రాయల్ పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి





బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్, రంగస్థలి నాయకులు



బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, అధికారులు

తిరుపతి కల్చరల్: సమసమాజ స్థాపన కోసం పాటుపడిన డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని టీటీడీ జేఈవో వీరబ్రహ్మం కోరారు. టీటీడీ ఆధ్వర్యంలో మహతి కళాక్షేత్రంలో శుక్రవారం డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో శ్రీవారి చిత్రపటానికి పూజలు నిర్వహించి, బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. టీటీడీ డెప్యూటీ ఈవోలు స్నేహలత, దేవేంద్రబాబు, టీటీడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

తిరుపతి కల్చరల్: బాబు జగ్జీవన్‌రామ్ మెమోరియల్ ట్రస్ట్ భవన్ కమిటీ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్‌రామ్ భవన్ కమిటీ చైర్మన్ నల్లాని బాబు, ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, సహాయ కార్యదర్శి ఎ.గంగులయ్య, కరుణాకర్ పాల్గొన్నారు. టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చీర్లకిరణ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సునీల్‌కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, కోశాధికారి రేఖ, అసోసియేట్ అధ్యక్షుడు మణికంఠ, అంకయ్య పాల్గొన్నారు. రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, మురళి, సుబ్రమణ్యంరెడ్డి, ప్రభాకర్ నాయుడు కస్పా పద్మనాభం పాల్గొన్నారు. సీపీఎం నేతలు మురళి, దళిత సంఘాల నేతలు పరమశివన్, కోమలేశ్వరి, చెన్నకేశవులు, భాగ్యరాజు, మాదిగ మహాజన సంఘ నేతలు సుధాకర్‌బాబు మునిరాజు, కాటయ్య, వాలముని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

న్యాయవాదుల అసోసియేషన్ ఆధ్వర్యంలో...

తిరుపతి లీగల్: బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా తిరుపతి న్యాయవాదుల అసోసియేషన్ హాల్లో శుక్రవారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.

జగ్జీవన్‌రామ్ ఆదర్శనీయం

తిరుపతి కల్చరల్: అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపిన డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శం కావాలని టీటీడీ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు పిలుపు నిచ్చారు. బాబు జగ్జీవన్ మెమోరియల్ ట్రస్ట్ భవన్ ఆధ్వర్యంలో జగ్జీవన్ భవన్‌లో శుక్రవారం డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 177 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. భవన్ కమిటీ చైర్మన్ నల్లానిబాబు, ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, సహాయ కార్యదర్శి గంగులయ్య , గురు శంకర్, బి.రాజు, మాసాల గోపి, ముకుంద, లోకనాథం, భవన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు



బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న తిరుపతి న్యాయవాదుల సంఘం కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు



బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు తదితరులు







వేసవి ఉపశమనం

ఎండలకు తట్టుకోలేక యువత బావులు, నీటి గుంటలు, చెరువుల బాట పడుతున్నారు. బావులు, గుంటలు, చెరువుల్లో ఈత కొడుతూ ఎండల నుంచి ఉపశమనం పొందుతున్నారు. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని నాయుడుపేట, తుమ్మూరు వద్ద వేసవి తాపానికి తాళలేక కొందరు యువకులు చెరువులో ఈత కొడుతూ సరదాగా కేరింతలు కొడుతున్న దృశ్యాలు సాక్షి కెమెరా బంధించింది. - సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

అన్నమయ్యకు అభిషేకం



తిరుమల లేపాక్షి సర్కిల్లో ఉన్న అన్నమయ్య విగ్రహానికి గంధం తదితర సుగంధ ద్రవ్యాలతో శుక్రవారం అభిషేకం నిర్వహించారు. తొలి తెలుగు వాగ్గేయకారులు అన్నమాచార్యుల 521వ వర్ధంతి సందర్భంగా ఆయన వంశీయులు తాళ్లపాక భరద్వాజ్, తాళ్లపాక హయగ్రీవ నారాయణాచార్యులు, రాఘవ, కంచి రాజేష్, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

- సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

క్లుప్తంగా

ఓటు హక్కును వినియోగించుకోండి



గ్రామాల్లో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

పాకాల: ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ రాజగోపాల్ తెలిపారు. శుక్రవారం మండలంలోని పెద్దరామాపురం, పెద్దగోర్పాడు, గానుగపెంట, మద్దినాయనపల్లి, చిన్నగోర్పాడు గ్రామాల్లో కేంద్ర పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ ఆదేశాల మేరకు చంద్రగిరి డీఎస్పీ శరత్‌రాజ్‌కుమార్ ఉత్తర్వుల మేరకు సివిల్, కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ ఓటును నిర్భయంగా సద్వినియోగం చేసుకోవచ్చని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఓటర్లు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, స్థానిక, కేంద్ర పోలీసు బలగాలతో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తామని భరోసా కల్పించారు.

తనిఖీల్లో పట్టుబడ్డ నగదు

పాకాల: రైల్వే గేటుకు సమీపంలో తనిఖీలు నిర్వహిస్తుండగా రికార్డులు లేని నగదు పట్టుబడ్డ సంఘటన మండలంలో చోటు చేసుకుంది. శుక్రవారం సీఐ రాజగోపాల్ తెలిపిన వివరాల మేరకు ఆర్టీసీ బస్టాండ్‌కు సమీపంలోని రైల్వే గేటు వద్ద రెవెన్యూ అధికారులు, పోలీసులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ప్రైవేట్ వ్యక్తుల వద్ద రికార్డులు లేని రూ.1,09,000 నగదును గుర్తించినట్లు పేర్కొన్నారు. పట్టుబడిన నగదును తిరుపతి ఖజానా కార్యాలయంలో జమ చేసినట్లు వివరించారు. నగదుకు సంబంధించిన రికార్డులు చూపించిన అనంతరం నగదును తిరిగి అప్పగించనున్నట్లు సీఐ తెలిపారు.

రెండు కార్లు ఢీకొని ఇద్దరికి గాయాలు

చంద్రగిరి: ఎదురెదురుగా రెండు కార్లు ఢీకొన్న ఘటనలో ఇద్దరు గాయాలపాలైన ఘటన శుక్రవారం మండల పరిధిలోని ఏ.రంగంపేట పంచాయతీ కృష్ణాపురం హరిజనవాడ వద్ద చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. తిరుపతి నుంచి పీలేరుకు మారుతి సుజుకీ బాలెనో కారు వెళ్తోంది. ఈ క్రమంలో పీలేరు నుంచి తిరుపతికి వస్తున్న ఎతియోస్ వాహనం ఎదురుగా వస్తున్న కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో బాలెనో కారులోని ఇద్దరు ప్రయాణికులకు గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. క్షతగాత్రులు చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు 108 వాహనంలో వెళ్లారు. ప్రమాదం చోటు చేసుకున్న సమయంలో కారులోని బెలూన్లు తెరుచుకోవడంతో ప్రాణాపాయం తప్పిందని, లేకుంటే ప్రాణనష్టం వాటిల్లేదని స్థానికులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

సాంఘిక స్ఫూర్తి ప్రదాత జగ్జీవన్ రామ్





పేరూరు వద్ద బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, సర్పంచ్ దామినేటి కేశవులు

తిరుపతి రూరల్: స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన దార్శనికుడు బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు శుక్రవారం చంద్రగిరి నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తుడా చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పాల్గొన్నారు. తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీలో స్టాఫ్ క్వార్టర్స్ వద్ద బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి మోహిత్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. జోహార్ బాబూ జగ్జీవన్ రామ్ అంటూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. సామాజిక న్యాయ పోరాట యోధుడుగా, నిజమైన ప్రజాస్వామ్యవాదిగా రాణించారన్నారు. విద్యార్థి ఉద్యమకారుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా తన ప్రజా జీవితాన్ని ప్రారంభించి అతి పిన్న వయసులో శాసన సభ్యుడిగా ప్రజా ఆశీస్సులు పొందారని, ప్రజా సేవకు సంకల్పించారని తెలియజేశారు. స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారని, గాంధీజీ స్ఫూర్తితో శాసనోల్లంఘన ఉద్యమం, సత్యాగ్రహంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. నిస్వార్థంగా ప్రజలకు చేసిన సేవలను, త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడుదల మాధవరెడ్డి, పేరూరు సర్పంచ్ దామినేటి కేశవులు, డివిజన్ అధ్యక్షుడు చెంచు మోహన్ యాదవ్, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

చంద్రగిరి: భారత మాజీ ఉప ప్రధాని, దళిత నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను దళిత నాయకులు శుక్రవారం చంద్రగిరి టవర్ క్లాక్ సమీపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జగ్జీవన్‌రామ్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని సూచించారు. వరముని, భానుమూర్తి, మణి, సుబ్బరామయ్య, నాగార్జున, దళిత నాయకులు పాల్గొన్నారు.

పాకాలలో...

పాకాల: ఆర్టీసీ బస్టాండ్‌లో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కేవీపీఎస్ అధ్యక్షుడు నరేంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్‌రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, దళితనేత జగ్జీవన్‌రామ్ అని పేర్కొన్నారు. కేవీపీఎస్ నాయకులు హరిప్రకాష్, మాజీ ఎంపీటీసీ కుమారి, పరదేశి, గోవిందయ్య, కె.సుబ్రమణ్యం, టి.సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.





బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దళిత నాయకులు, కేవీపీఎస్ నాయకులు

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి



శ్రీనివాసపురంలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

- మన కోసం మన మోహిత్ కార్యక్రమంలో చెవిరెడ్డి లక్ష్మి
- శ్రీనివాసపురంలో బ్రహ్మరథం పట్టిన మహిళలు

తిరుపతి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి మార్గదర్శకత్వంలో పార్టీలు, రాజకీయాలకు అతీతంగా చంద్రగిరి నియోజకవర్గంలో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రతి పల్లెను అభివృద్ధి చేశారని ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మి తెలిపారు. తిరుపతి రూరల్ మండలం శ్రీనివాసపురం పంచాయతీలో శుక్రవారం గడప గడపకు మన కోసం... మన మోహిత్ కార్యక్రమాన్ని ఆమె చేపట్టారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా వివరించారు. ప్రతి వీధిలో మహిళలు ఆమెకు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. చంద్రగిరి నియోజకవర్గంలో రూ.989 కోట్లతో అభివృద్ధి చేసి రికార్డు సృష్టించిన ఘనత చెవిరెడ్డి కుటుంబానికే దక్కుతుందని సర్పంచ్ పద్మావతి పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో చెవిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని గ్రామానికి చెందిన మహిళలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్ద శేషునిపై శ్రీకోదండరాముని వైభవం



పెద్దశేష వాహనంపై ఊరేగుతున్న శ్రీసీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజైన శుక్రవారం రాత్రి పెద్దశేష వాహనంపై శ్రీసీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి అధిరోహించి ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కనువిందు చేశారు. గజరాజులు ముందు కదులుతుండగా, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా సాగింది. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు పలికి స్వామివారిని దర్శించుకున్నారు. తిరుమల పెద్ద జీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, డెప్యూటీ ఈవోలు గోవిందరాజన్, నాగరత్న, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు చలపతి, సురేష్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



స్వామివారి వాహనసేవ ముందు కళాకారుల ప్రదర్శన

డిప్యుటేషన్ రద్దుతో సరిపెట్టేశారు



జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుతో రుయా అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ఉమామహేశ్వరరావు (ఫైల్)

తిరుపతి తుడా: ఎన్నికల కోడ్ అమల్లో వున్నా ఆ నిబంధనలను లెక్కచేయకుండా రాజకీయాలకు తెరలేపిన రుయా ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ టి.ఉమామహేశ్వరరావుపై నామమాత్రపు చర్యలతో సరిపెట్టేశారు. కేవలం ఆయన డిప్యుటేషన్ రద్దు చేస్తూ మదర్ ప్లేస్ కడప జనరల్ ఆసుపత్రికి పంపించేలా డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) శుక్రవారం ఉత్తర్వులు జారీ చేయడం సర్వత్రా చర్చనీయాంశమైంది. రుయాలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్‌గా పనిచేస్తున్న ఉమామహేశ్వరరావు మార్చి 20వ తేదీ సాయంత్రం సింధూరి పార్క్ హోటల్‌లో జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును కలిసి మద్దతు ప్రకటించారు. ఆసుపత్రుల్లోని ఉద్యోగుల నుంచి మద్దతు కూడగడుతానని ఆయనకు హామీ ఇచ్చినట్టు తెలిసింది. ఇక్కడి ఉన్నతాధికారుల సిఫారసుతో డీఎంఈ నామమాత్రపు చర్యలు తీసుకున్నట్టు రుయా వర్గాలు వాపోతున్నాయి. దీనిపై ఉమామహేశ్వరరావును అధికారులు వివరణ కోరారు. తాను గతంలో ఎప్పుడో ఆరణి శ్రీనివాసులును కలిశానని, ఆ ఫొటో పాత రోజులవని బుకాయిస్తూ ఉన్నతాధికారులకు ఆయన తప్పుడు నివేదిక ఇచ్చారు. ఆయనపై కఠిన చర్యలు తీసుకోకపోతే అన్ని ఆధారాలతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసేందుకు ఆసుపత్రి వర్గాలు సిద్ధంగా ఉన్నాయి.

న్యాయమూర్తి ఔదార్యం



కోర్టు ఎదురుగా ఏర్పాటు చేసిన అరుగులు, పరదా

తిరుపతి లీగల్: తిరుపతి కోర్టు ఆవరణలోని కొన్ని కోర్టు భవనాలు వద్ద కక్షిదారులు, న్యాయవాదులకు సరైన మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. దీనిని స్థానిక నాలుగో అదనపు జూనియర్ సివిల్ జడ్జి గ్రంధి శ్రీనివాస్ గుర్తించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. స్థానిక నాలుగో అదనపు జూనియర్ జడ్జి కోర్టు వద్ద కూర్చోవడానికి అరుగులను ఏర్పాటు చేశారు. వేసవి కాలంలో ఎండ తీవ్రతను తట్టుకోవడానికి కోర్టు భవనం వద్ద పరదాలను ఏర్పాటు చేశారు. నాలుగో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సూపరింటెండెంట్ సుబ్బారెడ్డి, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది సహాయ సహకారాలతో న్యాయమూర్తి ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిసింది. దీనిపై న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పండుటాకులు విలవిల

- కాలు కూడా కదపలేని అవ్వాతాతల అవస్థలు
- పింఛను కోసం సచివాలయాల వద్ద పడిగాపులు
- చంద్రబాబు నాటి పాలనలో మళ్లీ గుర్తు చేశాడంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు
- చంద్రబాబు ఈ పాపానికి శిక్ష అనుభవిస్తాడంటూ శాపనార్థాలు



పింఛను కోసం సచివాలయం బయట పడిగాపులు కాస్తున్న పండుటాకులు



మంగళం సచివాలయంలో పింఛను పొందేందుకు కార్యాలయంలో అవ్వాతాతల అవస్థలు

చంద్రగిరి: «రామా... కృష్ణా అంటూ ఇంట్లోని కుటుంబ సభ్యులను చూసుకుంటూ జీవితాన్ని నెట్టుకొస్తున్న మాకు ఎందుకింత శిక్ష. నాలుగున్నరేళ్లుగా ఇంటికే వచ్చి పింఛను ఇచ్చేటోళ్లు. అలాంటిది ఎన్నికల పేరుతో మమ్మల్ని మండుటెండల్లో వేధించాలా. ఎన్నికల సమయంలో ప్రజలకు, మాలాంటి వృద్ధులకు మేలు చేకూరేలా రాజకీయ పార్టీలు వ్యవహరించాలి. అంతేగాని ఇలా మా ప్రాణాలతో చెలగాటం ఆడే హక్కు ఎవరిచ్చారు. చంద్రబాబు అధికార దాహంతో వృద్ధులకు ఇచ్చే పింఛనును కూడా అడ్డుకుంటున్నాడు. పాపం బాబుకు ఊరికేపోదు» అంటూ అవ్వాతాతలు మండిపడుతున్నారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో సామాజిక పింఛను పొందేందుకు రెండో రోజు శుక్రవారం కూడా లబ్ధిదారులు నానా అవస్థలు పడ్డారు. ఉదయం నుంచే సచివాలయాల వద్ద పింఛను కోసం పడిగాపులు కాశారు. వృద్ధులు, వికలాంగులు, అంధులు సచివాలయాలకు చేరుకోవడానికి శ్రమించాల్సి వచ్చింది. సహాయకులు లేనిదే స్వంత పనులు కూడా చేసుకోలేని అవ్వాతాతలను అతి కష్టం మీద సచివాలయాలకు చేరుకుని పింఛను తీసుకుంటున్నారు. వలంటీర్ల వ్యవస్థ ద్వారా పార్టీలకు అతీతంగా పారదర్శక పాలన అందిస్తున్న క్రమంలో, టీడీపీ అధినేత చంద్రబాబు డైరెక్షన్‌లో ఆయన అనుయాయులు ఎన్నికల సంఘానికి తప్పుడు ఫిర్యాదు చేసి, అవ్వాతాతలకు వలంటీర్ల ద్వారా పింఛను ఇవ్వకుండా అడ్డుకున్నారు. దీంతో ప్రభుత్వం ఈసీ ఆదేశాల మేరకు పింఛన్ల పంపిణీని సచివాలయ కేంద్రాల్లో ఇచ్చేందుకు సన్నాహాలు చేసింది. మూడో రోజు కూడా పింఛన్ల కోసం వృద్ధులు, దివ్యాంగులు సచివాలయాలకు క్యూ కట్టారు.

మాకెందుకీ ఖర్మం...



నెలనెలా ఇంటికి వచ్చి వలంటీరు అవ్వా పింఛను వచ్చింది ఇదిగో అంటూ ఇస్తుంటే చాలా ఆనందం వేసేది. ఆ డబ్బుతో నాకు కావాల్సిన మందులను తీసుకుని ఈ ముసలి ప్రాణాన్ని నిలబెట్టుకుంటున్నాను. ఇప్పుడు ఎలక్షన్లు వచ్చాయని, చంద్రబాబు నాయుడు వలంటీర్లు పింఛన్లు ఇయ్యకూడదని ఫిర్యాదు చేశాడంట. మా వలంటీరును అడిగితే సచివాలయానికి వెళ్లమన్నాడు. ఇక్కడకు వస్తే పైకి వెళ్లలేక ఇక్కడే ఉండిపోయాను. నా కూతురు కింద పడి కాలు విరిగింది. ఇప్పుడు ఆమె కూడా ఇక్కడికే వచ్చి పింఛను తీసుకోవాలంట. ఆమె ఎలా నడుస్తుంది. టీడీపీ నాయకుల వలన మా రాత ఇలా తయారైంది. ఈ వయస్సులో మమల్ని ఎందుకు ఇంతలా వేధించేది. మాకెందుకీ ఖర్మం. మమల్ని ఇలా వేధిస్తున్న వారు తప్పకుండా శిక్షను అనుభవిస్తారు. **- సరోజమ్మ, రెడ్డివీధి, చంద్రగిరి**

మండే ఎండలో వచ్చాను..



నేను శ్రీమూలస్థాన ఎల్లమ్మ వీధిలో ఉంటాను. పింఛను కోసం ఆటోలో వద్దామంటే రూ.100 అడిగారు. మాకిచ్చేదే రూ.3 వేలు. ఆ నగదుతో నేను నెలంతా మందులకు సర్దుకోవాలి. కుటుంబ సభ్యుల సహాయంతో ఇంత ఎండలో పింఛను కోసం వచ్చాను. మెట్లెక్కి పైకి పోలేక కిందనే కూర్చుండిపోయాను. అడిగితే పింఛను ఇస్తామని చెప్పారు. నాలుగున్నరేళ్ల పాటు వలంటీర్లు పింఛను ఇస్తే లేని తప్పు ఇప్పుడు వచ్చిందా. ఓట్ల కోసం మమల్ని ఎందుకు బలి చేసేది. గత ప్రభుత్వం మాదిరి ఇప్పుడు మళ్లీ సచివాలయాల వద్ద కాసుకూర్చోవాల్సి వచ్చింది. ఇదేమి ఖర్మ బాబు మాకు.

- మునిరెడ్డి, శ్రీమూలస్థాన ఎల్లమ్మ వీధి

ఈ పరిస్థితికి కారణం బాబు, పవన్‌లే...



వృద్ధులు, వికలాంగులు అని కనికరం లేకుండా మాపై కక్ష కట్టి పింఛన్‌ను ఇంటికి రాకుండా చేశాడు. చంద్రబాబుకు తోడు సన్యాసి పవన్‌కల్యాణ్ జతకట్టాడు. పేదల బాగోగులను ఏనాడు పట్టించుకోని ఇలాంటి వ్యక్తులు కర్మచాలక అధికారంలోకి వస్తే పేదలకు భస్మాసుర హస్తమే. 14ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి అవి చేస్తా, ఇవి చేస్తానని హామీ ఇస్తున్నాడే తప్ప ఇవి చేశానని చెప్పుకునే ధైర్యం లేని వ్యక్తి పేదల మంచి గురించి ఎందుకు ఆలోచిస్తాడు. రాబోయే రోజుల్లో మాలాంటి వాళ్లకు మంచి జరగాలంటే మళ్లీ జగనన్న సీఎం అయితేనే. సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, పేదలకు మంచి జరగాలన్నా జగనన్నతోనే సాధ్యం.

- పార్వతమ్మ, మంగళం

పేదలను బాధ పెడుతున్నారు



పేదలకు మంచి చేయకపోగా బాధపెట్టిన చంద్రబాబు మట్టికొట్టుకుపోతాడు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు పింఛన్ తీసుకోవాలంటే నరకం కనిపించేది. ఇచ్చే రూ.వెయ్యి పింఛన్ కోసం వారాల కొద్ది ఆఫీసులు చుట్టూ తిరగాల్సిన పరిస్థితి. దానికి తోడు ఇచ్చే పింఛన్‌లో సగం డబ్బులు ఆటోలకే సరిపోయేది. మా మనవడు జగన్ అధికారంలోకి వచ్చాక ఖర్చు, కష్టం లేకుండా వలంటీర్ల ద్వారా సూర్యుడు రాకముందే ఇంటికి పింఛన్ వచ్చేది. మళ్లీ జగన్ సీఎం చేసుకుంటేనే మంచి జరుగుతుంది. ప్రతిపేద వాడు గుర్తు పెట్టుకుని ఓటు వేస్తేనే ఇంటికి పింఛన్లు వస్తాయి.

- వీరేశం, సప్తగిరినగర్ పంచాయతీ మంగళం

పెన్షనర్లను ఏడిపించడమే ఇది...



వలంటీర్లు ప్రతీ నెల 1వ తేదీన ఇంటికి వచ్చి పింఛన్‌ను అందజేసేవారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత పడిగాపులు కాసే అవస్థ లేకుండా పోయింది. ఎక్కడ ఉన్నా సరే వెతుక్కుంటూ వచ్చి వలంటీర్లు పింఛన్‌ను అందజేసేవారు. చంద్రబాబు నాయుడు చేసిన పనికి తిరిగి పింఛన్ కోసం పంచాయతీ ఆఫీస్‌కు వెళ్లి పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఇలాంటి చర్యలకు పాల్పడడం, పెన్షనర్లను ఏడిపించడం సరికాదు.

ఎం.వనిత, పాకాల మండలం

ప్రజలకు మంచి జరిగితే ఓర్వలేకనే...



ప్రజలకు మంచి జరిగితే ఓర్వలేక చంద్రబాబు నాయుడు ఇలాంటి పనులు చేస్తున్నారు. వలంటీర్లు వచ్చి పింఛన్ ఇస్తే మీకు ఏంనష్టం జరుగుతుంది. మీరు మంచి చేయరు, మంచి చేసే వారిని చేయనివ్వరు. ఎండలో ఈ వయసులో పింఛన్ కోసం తిరగాల్సిన పరిస్థితి కల్పించారు. సుమారు రెండు కిలోమీటర్లు వెళ్లి పింఛన్ తీసుకున్నాను. వృద్ధుల శాపం చంద్రబాబునాయుడికి తప్పకుండా తగులుతుంది.

- కె.వెంకట్రామయ్య, పెద్దదళితవాడ, పాకాల

రెండు కుటుంబాల మధ్య ఘర్షణ



ఘర్షణలో తీవ్రంగా గాయపడిన ఈశ్వరమ్మ

రామచంద్రాపురం: మండలంలోని నెమళ్లగుంటపల్లి గ్రామంలో రెండు కుటుంబాల మధ్య ఘర్షణ జరిగి పలువురికి గాయాలైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన కామసాని దొరమ్మ ఇంటిముందు చెత్త ఊడ్చుతుండగా పక్కింటి సుందరమ్మ ఇంటి ముందు చెత్త పడడంతో దొరమ్మ, సుందరమ్మల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో దొరమ్మ, కొండారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రూపేష్, చిన్నక్క, ఈశ్వరమ్మలు పరస్పరం దాడి చేసుకున్నారు. ఈ ఘర్షణలో దొరమ్మ, కొండారెడ్డి, ఈశ్వరమ్మ, నవీన్‌లకు రక్తగాయాలయ్యాయి. ఈశ్వరమ్మ పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో తిరుపతి రుయాకు తరలించారు. ఎస్‌ఐ చిరంజీవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆకట్టుకున్న ఉగాది కవి సమ్మేళనం

తిరుపతి సిటీ: ఎస్వీయూ తెలుగు విభాగం, ఈ తరం కవితా వేదిక సంయుక్తంగా వర్సిటీలోని జీఎస్ రెడ్డి సెమినార్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన క్రోధి నామ సంవత్సర ఉగాది కవి సమ్మేళనం ఆకట్టుకుంది. తెలుగు విభాగాధిపతి ప్రొఫెసర్ ఈశ్వరమ్మ మాట్లాడుతూ భాషా సాహిత్యాలను ప్రచారం చేయడానికి వర్క్‌షాపులు, కవి సమ్మేళనాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు. సలహాదారు పేట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ తెలుగు విభాగంలో చదువుకున్న విద్యార్థులు కవులుగా మంచి గుర్తింపు పొందుతున్నారని కొనియాడారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లను అతిథులు అందజేశారు. ఎస్జీడీ చంద్రశేఖర్, తోట వెంకటేశ్వర్లు, ఆచార్య మేడిపల్లి రవికుమార్, డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి, బీరు అశోక్, దామోదర్‌నాయుడు పాల్గొన్నారు.